595) సామవరాళి

ప॥ ఏమని విన్నవించేము యిట్టె కనుగొనవయ్యా। మోమున జేతులలోన మొక్కులున్నవి॥

చ॥ నెలత మనసులోన నిండువలపులున్నవి। సెలవి నవ్వులలోన సిగులున్నవి।
తలిరుమోవి మీద తరి తీపులున్నవి। కలువ కన్నులలోన కాంక్షలున్నవి॥

*****************************************************************************



*****************************************************************************

చ॥ అంగన మాటలలోన నడియాస లున్నవి। రంగగు చన్నులపై కరగులున్నవి।
అంగపు సేవలలోన బ్రియములెల్లా నున్నవి। సింగారపు గొప్పమీద సేసలున్నవి॥

చ॥ కప్పి యలమేలుమంగ కౌగిట నీ మేనున్నది। చిప్పిల జెక్కులమీద చిహ్నాలున్నవి।
యిప్పుడె శ్రీవేంకటేశ యిద్దరును గూడితిరి। నెప్పున నీకె వేల నీ వుంగర మున్నది॥